ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తన ఆస్ట్రియా పర్యటన ఫలవంతమైందని , రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు న్యూఢిల్లీలో ప్రముఖ ఆర్థికవేత్తలతో సంభాషిస్తారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి వారి అభిప్రాయాలు, సూచనలను ఆయన స్వీకరిస్తారు.
3. మెడికల్ కాలేజీలుగా మారిన ప్రస్తుత జిల్లా , రిఫరల్ ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందుతాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. BIMSTEC విదేశాంగ మంత్రుల రిట్రీట్ నేడు న్యూఢిల్లీలో ప్రారంభం కానుంది.

------

**PM AUSTRIA VISIT ROUNDUP**

తన ఆస్ట్రియా పర్యటన ఫలవంతమైందని, రెండు దేశాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. తన చారిత్రక పర్యటనలో భాగంగా ఆయన వియన్నాలో ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్ తో చర్చలు జరిపారు. రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కొత్త మార్గాలు అన్వేషించామని మోదీ చెప్పారు. అంతర్జాతీయ అంశాలతో పాటు ఉక్రెయిన్ సంక్షోభంపై కూడా ఇద్దరు నేతలు చర్చించారు. యుద్ధానికిది సమయం కాదని ప్రపంచంలో ఎక్కడైనా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అంగీకార యోగ్యం కాదని మోదీ చెప్పారు. చర్చలు, దౌత్యం ద్వారా సత్వర శాంతి స్థాపనకు భారత్, ఆస్ట్రియా ప్రయత్నిస్తాయని మోదీ తెలిపారు. ఈ లక్ష్య సాధనకు గల అన్ని

అవకాశాలను వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. భారత్, ఆస్ట్రియా బంధానికి 75ఏళ్లయిన సందర్భంగా తాను రావడం గొప్ప విషయమని ప్రధాని వ్యాఖ్యానించారు. పలు రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించామని ప్రధాని మోదీ తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, ఆవిష్కరణ, సంప్రదాయేతర ఇంధనం, హైడ్రోజన్, జలం, వ్యర్థాల నిర్వహణ, కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోనున్నామని చెప్పారు. వృత్తి నిపుణుల చట్టబద్ధ వలసలపై ఇప్పటికే ఒప్పందం కుదిరిందని తెలిపారు. వాతావరణ మార్పులు, ఉగ్రవాదంపై ఆలోచనలను పంచుకున్నామని వివరించారు. అంతర్జాతీయ సౌర, విపత్తుల నిర్వహణ వసతుల భాగస్వాముల, జీవ ఇంధన కూటమిలో చేరాలని ఆస్ట్రియాను కోరానని ప్రధాని చెప్పారు. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించామని, ఐక్యరాజ్య సమితిని సంస్కరించాల్సిన అవసరంపై ఏకాభిప్రాయం వ్యక్తమైందని వెల్లడించారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆస్ట్రియా కంపెనీలను ప్రధాని ఆహ్వానించారు. రెండు దేశాల్లోని కంపెనీల సీఈవోలను ఉద్దేశించి మోదీతోపాటు నెహమ్మర్ ప్రసంగించారు. భారత్ ప్రభావశీలమైన, అత్యంత విలువైన దేశమని, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి స్థాపనలో కీలక భాగస్వామి అని ఆస్ట్రియా ఛాన్సలర్ నెహమ్మర్ తెలిపారు. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాండర్ బెల్లెన్‌తో కూడా ప్రధానమంత్రి మోదీ భేటీ అయ్యారు. పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై వారి మధ్య చర్చలు జరిగాయి. దాదాపు 40ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి ఆస్ట్రియాలో పర్యటించారు.

**NSD**

**PM - LEFT FOR DELHI**

ఆస్ట్రియాలో తన పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వియన్నా నుంచి న్యూఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాల తర్వాత ఈ అత్యున్నత స్థాయి పర్యటన భారతదేశం-ఆస్ట్రియా సంబంధాలను విస్తృతం చేస్తుందన్నారు.

**NSD**

## PM-ECONOMISTS BUDGET

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు న్యూఢిల్లీలో ప్రముఖ ఆర్థికవేత్తలతో సంభాషిస్తారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి వారి అభిప్రాయాలు, సూచనలను ఆయన స్వీకరిస్తారు. ఆర్థికవేత్తలతో పాటు, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ , ఇతర సభ్యులతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22న ప్రారంభం కానుండగా, 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి గానూ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. గత నెలలో పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ ఈ బడ్జెట్‌లో ఆర్థిక, సామాజిక నిర్ణయాలతో పాటు అనేక చారిత్రాత్మక చర్యలు కూడా ఉంటాయన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

**NSD**

## BIMSTEC- FOREIGN AFFAIRS' RETREAT

బే ఆఫ్ బెంగాల్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ BIMSTEC విదేశాంగ మంత్రుల రిట్రీట్ నేడు న్యూఢిల్లీలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తన BIMSTEC సహచరులకు ఆతిథ్యం ఇస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. బంగాళాఖాతం ప్రాంతం , సముద్రతీర ప్రాంతాలలో భద్రత, కనెక్టివిటీ, వాణిజ్యం, పెట్టుబడి రంగాలలో సహా పలు రంగాలలో సహకారాన్ని విస్తృతం చేయడానికి , మరింతగా పెంచుకోవడానికి ఈ కార్యక్రమం అవకాశాన్ని కల్పిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. BIMSTEC విదేశాంగ మంత్రుల రిట్రీట్ మొదటి ఎడిషన్ గత ఏడాది జూలైలో థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగింది. ఏడు దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల మధ్య సహకారం కోసం BIMSTEC ఏర్పడింది.

**NSD**

**INDIA- FRANCE-UAE**

భారత- ఫ్రాన్స్-యూఏఈ దేశాల త్రైపాక్షిక సమావేశం దృశ్యమాధ్యమం ద్వారా జరిగింది. మూడు దేశాల మధ్య ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు, ఇంధనం, పర్యావరణం, సంస్కృతి, విద్య, ప్రజల మధ్య సంబంధాలు మొదలైన ప్రధాన అంశాల పైన చర్చ సాగింది. 2023 ఫిబ్రవరిలో మూడు దేశాల మధ్య ఏర్పరచుకున్న ప్రణాళికను అనుసరించి పరస్పర సహకారాన్ని పెంపొందించుకునే విషయంలో ఈ చర్చలు సాగాయి.

NSD

## HEALTH-NHM

మెడికల్ కాలేజీలుగా మారిన ప్రస్తుత జిల్లా , రిఫరల్ ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందుతాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర లేఖ రాశారు. 157 మెడికల్ కాలేజీలలో 108 ఇప్పటికే పని చేస్తున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేయడం , అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కొత్త వైద్య కళాశాలలను తెరవడానికి కేంద్ర నిధుల మద్దతును అందించడానికి కేంద్ర ప్రాయోజిత పథకం 2014లో ప్రవేశపెట్టింది. వైద్య కళాశాలల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుతం దేశంలో 706 మెడికల్ కాలేజీలు ఉన్నాయి.

**NSD**

## AMARNATH YATRA

జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుండి కాశ్మీర్ లోయకు మరో 4,885 మంది యాత్రికుల బృందం అమర్‌నాథ్ గుహ పుణ్యక్షేత్రానికి బయల్దేరింది. ఈ బృందంలో 3622 మంది పురుషులు, 1086 మంది మహిళలు, 14 మంది పిల్లలు, 111 మంది సాధువులు & 52 మంది సాధ్వీలు ఉన్నారు. 1894 మంది యాత్రికులు తెల్లవారుజామున

3:05 గంటలకు బాల్తాల్‌కు , 2991 మంది పహల్గామ్ బేస్ క్యాంప్‌కు తెల్లవారుజామున 3 గంటల 25 గంటలకు బయలుదేరారు.

**NSD**

**MAHA-ASSEMBLY PASSES**

పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే ఐదేళ్ల వరకు కారాగార శిక్ష విధించేందుకు వీలు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఆమోదించింది. 2024 పోటీ పరీక్షల అక్రమాల నిరోధ చట్టానికి సంబంధించిన బిల్లును మంత్రి శంభురాజ్ దేశాయ్ గత నెల 28న శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం దోషులకు మూడేళ్ల శిక్ష పడుతుంది. ఐదేళ్ల వరకు శిక్ష పొడింగించడంతో పాటు 10 లక్షల రూపాయల జరిమాన విధించవచ్చు.

NSD

**BJP-JOINING**

ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభ్యుడు రాజ్ కుమార్ ఆనంద్, ఆ పార్టీకి చెందిన మరో శాసనసభ్యుడు కర్తార్ సింగ్ తన్వార్ బిజెపిలో చేరారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవ వారిని పార్టీలో చేర్చుకున్నారు. ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఆమ్ ఆద్మీ కి చెందిన ఇతర నాయకులు కూడా బిజెపిలో చేరారు.

NSD

**DENGUE:**

దేశవ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిని అరికట్టే చర్యల సంసిద్ధతను సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాధి నిరోధం, నియంత్రణ, నిర్వాహణకు పథకాలు రూపొందిస్తున్నామని, ఈ విషయంలో రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. తమ మంత్రిత్వ శాఖ త్వరలో 24 గంటలు పనిచేసే డెంగ్యూ హెల్ప్ లైన్ ను

ప్రారంభిస్తుందని, అలాగే రాష్ట్రాలు కూడా ఈ తరహా హెల్ప్ లైన్ ప్రారంభించాలని, విద్యా, గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి, తదితర మంత్రిత్వ శాఖల సమన్వయంతో డెంగ్యూ వ్యాధి కట్టడికి తగిన ప్రణాళిక రూపొందించేందుకు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ సమావేశాలు నిర్వహిస్తుందని జెపి నడ్డా చెప్పారు.

**NSD**

**PM - INDOLOGISTS**

Prime Minister Narendra Modi met Professor Birgit Kellner, Dr. Martin Gaenszle, Dr. Karin Preisendanz and Dr. Borayin Larios in Vienna yesterday. Mr Modi in a social media post said, they are well-respected academics and researchers who have devoted great effort towards studying aspects of Indian history and culture. He said, it was wonderful to hear their extensive insights. He commended them for their role in popularising Indian culture all over the world. Mr Modi also met Nobel Laureate Anton Zeilinger. The Prime Minister said, Mr Zeilinger's work in quantum mechanics is pathbreaking and will continue to guide generations of researchers and innovators. Mr Modi said, his passion for knowledge and learning was clearly visible. The Prime Minister talked about India's efforts like the National Quantum Mission and how it is nurturing an ecosystem for tech and innovation.

**PM - LEFT FOR DELHI**

Prime Minister Narendra Modi has left for New Delhi from Vienna after concluding his productive visit to Austria. MEA Spokesperson Randhir Jaiswal said, this high level visit after four decades will widen and deepen India-Austria relations.

**HEALTH-NHM**

The Ministry of Health and Family Welfare has clarified that existing district and referral hospitals which have been converted into Medical Colleges will continue to receive funding from the Central Government. Union Health Secretary Apurva Chandra has written a letter to States and Union Territories in this regard. The Ministry of Health has said that of these 157 medical colleges, 108 have already become functional as of now.

Of the 157 colleges approved, 40 are located in the aspirational districts. The Ministry said, a centrally sponsored scheme to provide central funding support for opening new medical colleges by strengthening and upgrading the district hospitals was introduced in 2014. The Ministry said, the government is taking concerted efforts to increase the number of medical colleges. At present, there are 706 medical colleges in the country.

**PM-ECONOMISTS BUDGET**

Prime Minister Narendra Modi will interact with eminent economists in New Delhi today. He will elicit their views and suggestions for the upcoming Union Budget. Apart from economists, experts from different sectors will also attend the meeting along with Vice Chairman Suman Bery and other members of the NITI Aayog. The Budget Session of Parliament will begin on 22nd of this month and on 23rd Finance Minister Nirmala Sitharaman will present the Union Budget 2024-25 in the Lok Sabha. It will be the first budget presented by the Narendra Modi Government in its third term. During the joint sitting of both Houses of Parliament last month, President Droupadi Murmu had asserted that this budget will be an effective document of the government's far-reaching policies and futuristic vision. She had said that along with major economic and social decisions, many historic steps will also be seen in this budget. An interim budget was presented in February this year due to the Lok Sabha Elections.

**BIMSTEC- FOREIGN AFFAIRS' RETREAT**

The 2nd Bay of Bengal Initiative for Multi-sectoral Technical and Economic Cooperation (BIMSTEC) Foreign Ministers' Retreat will begin today in New Delhi. The External Affairs Ministry has informed that External Affairs Minister S. Jaishankar will host his BIMSTEC counterparts at the event. It added that the event will provide an opportunity for the grouping's members to broaden and deepen cooperation across sectors including in the fields of security, connectivity, trade and investment in the Bay of Bengal region and littoral areas. The first edition of the BIMSTEC Foreign Ministers' Retreat was held in Bangkok, Thailand, in July last year. BIMSTEC is a grouping of seven South and Southeast Asian countries for multifaceted cooperation.

**PM AUSTRIA VISIT ROUNDUP**

Prime Minister Narendra Modi has described his Austria visit historic and immensely productive, which has added vigour to the two countries' friendship. Wrapping up his visit to Austria, Mr Modi said, he is happy to attend diverse programmes in Vienna and thanked Chancellor Karl Nehammer, the Austrian government, and the people for their hospitality and affection.

After his talks with Austrian Chancellor Nehammer in Vienna, PM Modi said that India and Austria have identified new possibilities to further strengthen mutual cooperation besides deciding to give a strategic direction to their bilateral ties. In a joint statement along with the Austrian Chancellor, Mr Modi said that he also held detailed discussions on the current geopolitical situation in the world, including the conflict in Ukraine or the situation in West Asia.

The Prime Minister also said that India and Austria will work together in areas such as infrastructure development, innovation, renewable energy, hydrogen, water and waste management, artificial intelligence (AI) and quantum technology and a blueprint for cooperation over the coming decades has been prepared. Mr Modi also said that Austria has been invited to join the International Solar Alliance, Coalition for Disaster Resilient Infrastructure, and the Biofuel Alliance.

Addressing a group of leading Austrian and Indian CEOs with Chancellor Nehammer, Prime Minister Modi called on the Austrian business stakeholders to look at the fast-unfolding opportunities in India, as the country moves to become the third-largest economy in the world over the next few years. He urged Austrian companies to leverage the Indian economic landscape for high-quality and cost-effective manufacturing under the Make in India programme both for the domestic and international market. Prime Minister Modi also met Nobel physics laureate Anton Zeilinger and explored the possibilities around quantum technologies, along with a discussion over spirituality. The PM also met distinguished Austrian Indologists Professor Birgit Kellner, Dr Martin Gaenszle, Dr Borayin Larios, and Dr Karin Preisendanz and discussed the rich tapestry of Indian history, philosophy, art, and culture, along with the origins of Indology in Austria. Concluding his visit with an address to the Indian diaspora in Vienna, Mr Modi said that the world sees India with great hope and everyone across the globe wants to learn more about India. He also said that India and Austria, though geographically distant, have many similarities. Prime Minister said, democracy and shared values of liberty, equality, pluralism, and respect for the rule of law connect India and Austria.

**AMARNATH YATRA**

Another batch of 4,885 pilgrims left Bhagwati Nagar Yatri Niwas base camp in Jammu for the Kashmir valley to perform pilgrimage to Amarnath Cave Shrine. The

pilgrims left the base camp in a cavalcade of 191 vehicles early this morning. The batch included 3622 Men, 1086 Women, 14 Children, 111 Sadhus & 52 Sadhvies (female sadhus). Of these 1894 pilgrims left for Baltal at 3:05 AM and 2991 for Pahalgam base camp at 3:25 AM from where they will proceed for their further journey to the holy cave.